కరీమాబాద్: ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కు బతుకమ్మలు, బోనాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు, నన్నపునేనిని గజమాలతో సత్కరిస్తున్న యూనియన్ నాయకులు, ప్రచారంలో పాల్గొన్న జనసందోహం

మళ్లీ కేసీఆరే సీఎం కావాలి

- అప్పుడే అభివృద్ధి, పథకాలు కొనసాగుతాయి
- తూర్పులో గులాబీ జెండా ఎగురవేయాలి
- తెలంగాణకు కేసీఆర్ శ్రీరామరక్ష
- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్
- తూర్పు అభివృద్ధి కోసం మరోసారి నన్నపునేనిని ఆశీర్వదించాలి
- వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్
- బీఆర్ఎస్ ప్రచారానికి విశేష స్పందన

కరీమాబాద్, నవంబర్ 19: తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ కేసీఆరే సీఎం కావాలని బీఆర్ఎస్ వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ 32వ డివిజన్‌లో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నన్నపునేని మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తున్నదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో, రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అండదండలతో తూర్పును గొప్పగా అభివృద్ధి చేశానన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా పనులు చేసినట్లు చెప్పారు. ప్రతి ఇంటికీ తాగునీరు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ప్రజలు ఓటుతో ప్రతిపక్షాలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తూర్పులో మరోమారు గులాబీ జెండాను ఎగురవేసేందుకు ప్రజలు సిద్ధం కావాలని కోరారు. ఎంపీ పసునూరి దయాకర్ మాట్లాడుతూ తెలంగాణకు సీఎం కేసీఆర్ శ్రీరామరక్ష అన్నారు. తూర్పు మరింత అభివృద్ధి చెందాలంటే మరోమారు నన్నపునేనిని ఆశీర్వదించాలన్నారు. ప్రచారంలో భాగంగా మహిళలు బతుకమ్మలు, బోనాలు, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రతి ఒక్కరిని కలిసి ఆప్యాయంగా పలకరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లం పద్మ, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పొగాకు సందీప్, మాజీ కార్పొరేటర్లు నాగపురి కల్పన, పల్లం రవి, డివిజన్ ఇన్‌చార్జి నాగపురి సంజయ్‌బాబు, నాయకులు జబ్బార్, పరదేశి రాజేశ్, బత్తుల కుమార్, రాజమణి, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నాయి.

ప్రజలంతా బీఆర్ఎస్ వైపే..

గిర్మాజీపేట: సంక్షేమ ప్రభుత్వానికే ప్రజల సంపూర్ణ మద్దతు ఉందని, వచ్చే ఎన్నికల్లో ఇది నిజమవుతుందని, ప్రజలంతా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ వైపే ఉన్నారని నన్నపునేని నరేందర్ అన్నారు. శనివారం రాత్రి బీజేపీ, బీజేవైఎం నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా శివనగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు భూపాల్, ప్రసాద్ ఆధ్వర్యంలో బీజేపీ రజక సెల్ జిల్లా కన్వీనర్ కొత్తపల్లి రాజేశ్, బీజేవైఎం జిల్లా సెక్రటరీ సురేశ్, ఓబీసీ మోర్చా డివిజన్ అధ్యక్షుడు రామరాజు, బూత్ ప్రెసిడెంట్ యాట సురేశ్, బీజేవైఎం నాయకులు బోయిని మహేశ్, సురేశ్, గుండం ప్రసాద్, కొమురవెల్లి శామ్యూల్, ఆకుల రమేశ్, ఒంటెల ప్రతాప్‌ను ఎమ్మెల్యే బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేస్తామని పార్టీలో చేరిన వారు అన్నారు.

ప్రైవేట్ టీచర్స్‌కు అండగా ఉంటా..

కరీమాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ టీచర్స్ యూనియన్‌కు అన్ని విధాలా అండగా ఉంటానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హామీ ఇచ్చారు. ఫోర్టురోడ్డులోని రోటరీక్లబ్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ టీచర్స్ యూనియన్ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నన్నపునేని పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ టీచర్స్ యూనియన్ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఎన్నికల్లో తనకు మద్దతు ప్రకటించిన యూనియన్‌కు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నన్నపునేనిని వారు గజమాలతో సత్కరించారు.

నరేందర్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు

పోచమ్మమైదాన్: ఎమ్మెలే నన్నపునేని నరేందర్‌కు మద్దతుగా 12వ డివిజన్‌లోని పలు కాలనీల ప్రజలు ఏకగ్రీవంగా తీర్మానాలు చేసి, ఎమ్మెల్యే నరేందర్‌తోపాటు ఎంపీ పసునూరి దయాకర్‌కు తీర్మాన ప్రతులు అందజేశారు. తూర్పు నియోజకవర్గంలోని అన్ని కాలనీలు గొప్పగా అభివృద్ధి చెందాయని, తమకు అండగా ఉంటున్న ఎమ్మెల్యేను గెలిపిస్తామని స్పష్టం చేస్తూ ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. డివిజన్‌లోని కట్టమైసమ్మ పరపతి సంఘం, స్నేహనగర్, వీవర్స్ కాలనీ, ఉమ్మడి డాక్టర్స్ కాలనీ తోపాటు అనుబంధ కాలనీలన్నీ మూకుమ్మడిగా మద్దతు వ్యక్తం చేస్తూ ఆమోద పత్రాలను వారికి అందజేసి, నరేందర్ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ కావటి కవితా రాజు, ఎన్నికల డివిజన్ ఇన్‌చార్జి యెలుగం శ్రీనివాస్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సోల రాజు, యూత్ నాయకులు రామ్‌కీ యాదవ్, స్నేహనగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గుర్రం చంద్రశేఖర్, కాశెట్టి వేణు, బండారి శ్రీనివాస్, యతిరాజు నర్సింహ పాల్గొన్నారు.

నరేందర్‌కు పెండ్లి రోజు శుభాకాంక్షలు..

వరంగల్ 22వ డివిజన్ బ్యాంకు-2, శాంతినగర్ కాలనీవాసులు వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్‌తో కలిసి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యేకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు తినిపించారు. అలాగే, కారు గుర్తుకే ఓటు వేసి మళ్లీ గెలిపిస్తామంటూ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, డివిజన్ ఇన్‌చార్జి మావురపు విజయభాస్కర్‌రెడ్డి, కార్పొరేటర్లు సురేశ్‌కుమార్ జోషి, కావటి కవిత, డివిజన్ అధ్యక్షుడు కంచర్ల శివ, సోల రాజు, యాకూబ్ పాల్గొన్నారు.

ఎంపీ దయాకర్, ఎమ్మెలే నరేందర్‌కు ఏకగ్రీవ తీర్మానాల ప్రతులను అందజేస్తున్న కాలనీవాసులు

వన భోజనాలకు హాజరైన ఎమ్మెల్యే

ఖిలావరంగల్: వరంగల్, హనుమకొండ పట్టణ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఖిలావరంగల్‌లో కార్తీకమాస వన భోజన మహోత్సవం నిర్వహించారు. పద్మశాలీ కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నాయి. అనంతరం రామాయణ ఇతిహాసాలకు సంబంధించి నృత్య రూపకాలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవానికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, మేయర్ గుండు సుధారాణి హాజరయ్యారు.

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

- వాడవాడలా గులాబీ శ్రేణుల ఇంటింటా పర్యటన
- సంక్షేమ పథకాలను వివరిస్తూ కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థన
- నన్నపునేనిని మరోసారి గెలిపించాలని విజ్ఞప్తి

గిర్మాజీపేట, నవంబర్ 18: బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారంలో జోరు పెంచారు. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ గెలుపు కోరుతూ పార్టీ నేతలు ప్రచారం చేస్తున్నారు. ఆదివారం 25, 26, 28, 33 డివిజన్లలో కార్పొరేటర్లు బస్వరాజు శిరీష, బాలిన సురేశ్, గందె కల్పన, బీఆర్ఎస్ నేత ముష్కమల్ల సుధాకర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి నరేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జన్ను స్కైలాబ్, కొలిపాక శ్రీనాథ్, జన్ను శ్యామ్, నెల్సన్, బండారి రమేశ్, ఎండీ అమీన్, ఎండీ యాకూబ్‌పాషా పాల్గొన్నారు.

నన్నపునేనికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు

వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్‌కు రోజురోజుకూ మద్దతు పెరుగుతున్నది. 33వ డివిజన్‌లోని పద్మశాలీ పరపతి సంఘానికి సంబంధించిన 650 కుటుంబాల సభ్యులు తమ సంపూర్ణ మద్దతు నరేందర్‌కే ఉంటుందని వాగ్దానం చేసి, అందుకు సంబంధించిన ఆమోద పత్రాన్ని ఎంపీ పసునూరి దయాకర్ సమక్షంలో నన్నపునేనికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పద్మశాలీ కమ్యూనిటీ హాల్‌కు రూ. 35 లక్షల నిధులు కేటాయించి ఆత్మగౌరవ భవనం నిర్మిస్తున్నట్లు తెలిపారు. తూర్పు నియోజకవర్గంలో భవిష్యత్ తరాలు బాగుండాలనే ఉద్దేశంతోనే తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని నరేందర్ కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ముష్కమల్ల అరుణా సుధాకర్, డివిజన్ అధ్యక్షుడు మీరిపెల్లి వినయ్‌కుమార్, కుడా డైరెక్టర్ మోడెం ప్రవీణ్, పద్మశాలీ పరపతి సంఘం అధ్యక్షుడు ఓంప్రకాశ్, గంజి సదానందం, సాంబయ్య పాల్గొన్నారు.

19వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ ఓని భాస్కర్

24వ డివిజన్‌లో..

పోచమ్మమైదాన్: వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నరేందర్‌ను మరోసారి గెలిపించాలని కోరుతూ 24వ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్ ఆకుతోట తేజస్వినీ శిరీష్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో అర్హులకు సంక్షేమ పథకాలు అందుతున్నామని, బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే రానున్న కాలంలో మరిన్ని పథకాలు అమలు చేస్తుందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి నరేందర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో దాచెపల్లి సీతారం, తోట హరీష్, శివరాజ్, కిరణ్, హుస్సేన్, ఆజీం పాల్గొన్నారు.

నరేందర్ గెలుపు కోసం..

కాశీబుగ్గ: వరంగల్ 19వ డివిజన్ కాశీబుగ్గలోని పలు కాలనీల్లో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ ఓని భాస్కర్ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అభివృద్ధిని చూసి కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వేముల నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

మైనార్టీలంతా బీఆర్ఎస్ వెంటే..

ఖిలావరంగల్: ముస్లిం మైనార్టీలంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారని ఫుక్రా బిరాదరి జిల్లా అధ్యక్షుడు ఎండీ ఉల్ఫత్ అన్నారు. 37వ డివిజన్ గిరిప్రసాద్‌నగర్‌లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేస్తూ కారుగుర్తుకు ఓటు వేసి నన్నపునేనికి భారీ మెజార్టీ అందించాలని కోరారు.

గిర్మాజీపేట: నరేందర్‌కు ఆమోదపత్రం అందజేస్తున్న పద్మశాలీలు, పోచమ్మమైదాన్: 24వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ తేజస్విని, ఖిలావరంగల్: గిరిప్రసాద్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న ఉల్ఫత్